క్లుప్తంగా

టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ



టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి

నల్లగొండ: పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల 2024 సంవత్సరం టేబుల్ క్యాలెండర్‌ను గురువారం జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, వై.శ్రీనివాస్‌రెడ్డి, ఏపాల సత్యనారాయణరెడ్డి, కొప్పు రాంబాబు, కె.నరేందర్‌రెడ్డి, కె.బాలరాజ్‌రెడ్డి, యాకుబ్ నాయక్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కనగల్: టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ వద్ద ఎంఈఓ తరి రాములు, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షకార్యదర్శులు మురారిశెట్టి రమేష్, రామసహాయం అశోక్ రెడ్డి, ఉదయరాణి, జాన్‌ఖాన్, వెంకటేశ్వర్లు, పర్వతాలు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

కనగల్: ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్, నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు జెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి దొంతరబోయిన నాగరాజు, కోశాధికారి చిన్నపాక శ్రీను, ఉపాధ్యక్షుడు సురిగల శ్రీహరి సభ్యులు రాంబాబు, కృష్ణ, శివరాజ్, విష్ణు, సుధాకర్, ఆంజనేయులు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఓక్ ట్రీ విద్యార్థుల ప్రతిభ



ఓక్ ట్రీ పాఠశాల విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ ఫలితాల్లో నల్లగొండ పట్టణానికి చెందిన ఓక్ ట్రీ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. ప్రపంచ వ్యాప్తంగా 6వేలకు పైగా పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో ఓక్ ట్రీ పాఠశాలకు చెందిన 34 మంది విద్యార్థులు మొదటి లెవల్‌లో ర్యాంకులు సాధించి సెకండ్ లెవల్‌కు అర్హత పొందినట్లు పాఠశాల చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి తెలిపారు.

కష్టపడిన కార్యకర్తలకు ఫలితం దక్కుతుంది

కనగల్: కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఫలితం దక్కుతుందని కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలకరాజు వెంకటేశ్వర్లు, కెవిఆర్ కనగల్ సోషల్ మీడియా అధ్యక్షులు పోలే విజయ కుమార్, మైనార్టీ యువ నాయకుడు ఎస్కే షబీర్, యువజన కాంగ్రెస్ నాయకుడు మురళి, తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి అధికారికి వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండటౌన్: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని కోరుతూ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రావణ్‌కుమార్ గురువారం కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారి సురేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కాలుష్య పరిశ్రమల మూలంగా ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎండీ. అక్బర్, జిల్లా సత్యం, ఎస్‌కె. షరీఫ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు..

నార్కట్‌పల్లి : మిషన్ భగీరథ మంచినీటిని నార్కట్‌పల్లి పట్టణంలో అందించాలని కోరుతూ నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ హరిచందనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడబోయిన శ్రీనివాస్, కన్నెబోయిన నర్సింహ, గూడురు అంజిరెడ్డి, నవీన్‌రెడ్డి, పుల్లెంల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ వస్తువులపై కట్టడి ఏది?

- నాసిరకంగా తయారుచేసి రంగురంగుల ప్యాకెట్లలో విక్రయం
- వాటిని తిని అనారోగ్యం పాలవుతున్న చిన్నారులు
- పట్టించుకోని అధికారులు



నార్కట్‌పల్లి: వస్తువు ఏదైనా కాస్త కొత్తగా కనిపిస్తే చాలు చిన్న పిల్లలు ఆకర్షితులవుతారు. ఇదే అదునుగా భావించి పలు కంపెనీలు కల్తీ పదార్థాలకు ఆకర్షణీయంగా రంగులద్ది మార్కెట్లలో విక్రయిస్తున్నారు. ప్రధానంగా కాలనీల్లో, విద్యా సంస్థలు, దుకాణాల్లో నాసిరకమైన ప్యాకెట్లలో ఇవి లభిస్తున్నాయి. వాటిని తింటున్న చిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం నాణ్యత లేని వస్తువులు విక్రయించే దుకాణాల వైపు కన్నెత్తి చూడడం లేదు. చుట్టపుచూపుగా మండల కేంద్రాలకు నెలకోమారు వచ్చి తనిఖీ చేసినట్లు మమ.. అనిపిస్తున్నారు,

తీవ్ర దుష్ప్రభావం ..

ప్యాకింగ్ కవర్లలో తక్కువ ధరకు లభించే కల్తీ తినుబండారాలతో పిల్లల ఆరోగ్యం పాడవుతుంది. విషతుల్యమైన చిరుతిళ్లు పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలో వందల సంఖ్యలో తినుబండారాల దుకాణాలు నడుస్తున్నాయి. నాసిరకమైన ఉత్పత్తులను హైదరాబాద్ వంటి నగరాల నుంచి నేరుగా మండలాలకు వాహనాల్లో తీసుకువచ్చి విక్రయిస్తున్నారు.

పుట్టగొడుగుల్లా....

మార్కెట్‌లో బ్రాండెడ్ కంపెనీలను మినహాయిస్తే పలు నాసిరకం కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అవి ఎక్కడ ఉంటాయో, ఎలా తయారు చేస్తారో ఎవరికీ తెలియని పరిస్థితి. తినుబండారాలకు రంగులు చాట్ మసాల వేసి రుచిని జోడిస్తున్నారు, దీంతో పిల్లలు ఇష్టంగా తింటున్నారు. కొన్ని పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక దుకాణాలు వెలిశాయంటే ఆశ్చర్యపోనవసరం లేదు,

జీర్ణక్రియ మందగిస్తుంది



ప్యాకెట్‌లలో ఉన్న కల్తీ పదార్థాలు పిల్లలు తినడం వల్ల వారి జీర్ణక్రియ మందగిస్తుంది. తరచుగా కడుపు నొప్పి, వాంతులు అవుతాయి. మలబద్ధకం సమస్య అధికంగా ఉంటుంది. పిల్లలకు ఎక్కువగా చిరు ధాన్యలు, తినిపిస్తే ఆరోగ్యంగా ఉంటారు. గుర్తింపు ఉన్న కంపెనీ వారు తయారు చేసిన వాటిని మాత్రమే పిల్లలు తినాలి.

–డాక్టర్ రామకృష్ణ, నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం

కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నట్లు మా దృష్టికి వస్తే తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటాం. జిల్లా ఇన్‌చార్జ్‌గా ఉండడం వల్ల సక్రమంగా తనిఖీలు చేయలేకపోతున్నాం. మూడు నెలల క్రితం బేకరీల్లో తనిఖీలు చేశాం. కిరాణ షాపుల్లో కల్తీ వస్తువులు విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వండి చర్యలు తీసుకుంటాం.

–స్వాతి, ఫుడ్‌ఇన్‌స్పెక్టర్

హామీలు అమలు చేయాలి

చండూరు : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురైన భూ నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతోపాటు పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేదలను గుర్తించి ఇళ్లు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల సహాయ కార్యదర్శి ధనంజయ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, కొత్తపల్లి నరసింహ, చిట్టిమల్ల లింగయ్య, అంతిరెడ్డి, ఈరటి వెంకటయ్య, ఈరగట్ల స్వామి, గణేష్, బురకల అంజయ్య, గుయ్యని జంగయ్య, స్వామి, వెంకన్న, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన బసవోజు ఝాన్సీకి మంజూరైన రూ.4 లక్షల సీఎం ఆర్ఎఫ్ ఎల్ఓసీ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు గురువారం నకిరేకల్‌లో అందజేసి మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, దాసరి యాదగిరి, నర్సింహాచారి తదితరులు ఉన్నారు.

'రేపాల'కు నివాళి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సుఖేందర్‌రెడ్డి

నల్లగొండటౌన్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రేపాల సత్యనారాయణ సంస్మరణ సభ గురువారం నల్లగొండ పట్టణంలోని పోలీస్ ఆడిటోరియంలో నిర్వహించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరై సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రమేష్, రామ్మూర్తి, మదన్‌మోహన్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, స్వరాజ్యలక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, సవిత, సుమతి, జ్యోతిలు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ పాలనలోనే సర్పంచ్‌లకు ఇబ్బందులు'

మునుగోడు: బీఆర్‌ఎస్ పాలనలోనే సర్పంచ్‌లు అనేక ఇబ్బందులకు గురయ్యారని, కొందరు ఆర్థికంగా దెబ్బతిని ఆత్మహత్యలకు పాల్పడ్డారని సర్పంచ్‌ల ఫోరం మునుగోడు మండల అధ్యక్షుడు మిర్యాల వెంకన్న ఆరోపించారు. గురువారం మునుగోడులో ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్‌ల గురించి బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. దాదాపు ఏడాది పాటు సర్పంచ్‌లకు చెక్ పవర్ ఇవ్వకపోగా ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఇవ్వడంతో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేకపోయామన్నారు. అప్పులు చేసి పనులు చేస్తే ఆ బిల్లులు నెలల తరబడి ఇవ్వకపోవడంతో అనేక మంది ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మాడుగులపల్లి : మండలంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ జమీరొద్దీన్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి 2020 నవంబర్‌లోపు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు దరఖాస్తుకు అర్హులని తెలిపారు. వచ్చే నెల 6వ తేదీలోపు ఫారం–18 ద్వారా ఆన్‌లైన్‌లో లేదా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. త్వరలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక ఉన్నందున పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



నల్లగొండ రూరల్ : నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ రూరల్ : జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి, హైదరాబాద్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఆకునూరి సత్యనారాయణ, సిద్ధిక్, గుండు వెంకటేశ్వర్లు, ఇస్తారి, రఫిక్, రవి, క్రాంతి, వెంకటయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని గురువారం నకిరేకల్ పట్టణంలో నిర్వహించారు. మెయిన్ సెంటర్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణారెడ్డి, నక్క రాంబాబుగౌడ్, దొమ్మాటి సైదులు, గాదగోని ఏడుకొండలు, రావిరాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: ఎన్టీఆర్ వర్ధంతిని గురువారం మునుగోడులోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్, భువనగిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, మొగుదాల లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లి సత్తయ్య, మందుల నర్సింహ, కొలను వేణుగోపాల్‌రెడ్డి, దుబ్బాక స్వామి, రాములు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేకల యాదయ్య, మంగి మహేష్, నరేష్, వెంకటయ్య, రాములు తదితరులు ఉన్నారు.

బెల్టు షాపులను మూసివేయాలి

మునుగోడు: గ్రామంలో బెల్టు దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేయాలని కోరుతూ గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో మహిళలు, వివిధ పార్టీల నాయకులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్యం కోసం ఆలోచించి నియోజకవర్గ వ్యాప్తంగా బెల్టు దుకాణాలను మూసివేయిస్తున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, కొంపల్లి సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు దండు లింగస్వామి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఇష్టానుసారంగా తాటిచెట్ల నరికివేత

మునుగోడు: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లోని రైతుల వ్యవసాయ భూముల్లో, రోడ్ల వెంట ఉన్న తాటి చెట్లను అడ్డంగా నరికివేస్తున్నారు. ఓ వైపు అంతరిస్తున్న తాటి చెట్ల సంఖ్య పెంచడానికి హరితహారంలో తాటి మొక్కలు నాటుతున్నారు. కానీ ఆ మొక్కలు పెరిగి పెద్దవైన తరువాత పలువురు నరికివేస్తుండడంతో తాటి చెట్ల సంఖ్య భారీగా తగ్గిపోతోంది. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినా పట్టనట్లు వ్యవహరించడంతో తాటి చెట్లపై ఆధారపడి ఉపాధి పొందే గీత కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ఏడాది కాలంలో దాదాపు వెయ్యి నుంచి రెండు వేలకుపైగా తాటి చెట్లను నరికివేస్తున్నారని గీతకార్మికులు పేర్కొంటున్నారు. తాటిచెట్లను నరికివేయకుండా సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గీతకార్మిక సంఘం నాయకులు కోరుతున్నారు.



మునుగోడు గ్రామ శివారులో రోడ్డు పక్కన నరికివేసిన తాటిచెట్లు

ఆలయాల్లో స్వచ్ఛత పాటించాలి



ఆలయాన్ని శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్: ఆలయాల్లో స్వచ్ఛత పాటించాలని బీజేపీ నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు గురువారం నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీ శ్రీ భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వచ్ఛ దేవాలయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు ప్రసాద్ మాట్లాడుతూ శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, బీజేపీ నాయకులు రావెళ్ల కాశమ్మ, కూతురు విజయ, దాయం భూపాల్‌రెడ్డి, మేడం భాస్కర్, రావిరాల వెంకట్, నీరజ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటారు.. నిర్వహణ మరిచారు !



చండూరు పట్టణంలోని పార్కులో ఎండిన మొక్కలు

చండూరు : హరితహారం కార్యక్రమంలో భాగంగా చండూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ బాలాజీ ట్రీ పార్క్‌లో మొక్కలు నాటారు.. కానీ ఆ కార్యాలయ సిబ్బంది మొక్కల సంరక్షణ మరిచారు. పార్క్‌కు రక్షణగా చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ సరిగ్గా లేకపోవడంతో మూగ జీవాలు ఆ పార్క్‌లోకి వెళ్లి మొక్కలను తిన్నాయి. తిరిగి పార్కులో మొక్కలు నాటలేదు.

ఆకట్టుకున్న పోస్టల్ ఎగ్జిబిషన్



పోస్టల్ స్టాంపుల ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పోస్టల్ డివిజన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ గురువారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ప్రారంభమైంది. ఇందులో 1946 రకాల పోస్టల్ స్టాంపులను ప్రదర్శించారు. అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఎగ్జిబిషన్ పరిశీలించారు. పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 1000 మందికి పైగా విద్యార్థులు ఎగ్జిబిషన్‌ను తిలకించారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ కె.రఘునాథస్వామి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, మౌంట్ లిటరా జీ స్కూల్ ప్రిన్సిపాల్ తార, అసిస్టెంట్ సూపరింటెండెంట్ భూమయ్య, ఇన్‌స్పెక్టర్లు రవి, బుచ్చిబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పోస్టల్ అధికారులు



ఎగ్జిబిషన్ పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ: మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ నల్లగొండ బాలుర కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం (2024–25) బైపీసీ, ఎంపీసీ గ్రూప్‌లలో ప్రవేశానికి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎండి. మునీరుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి tmreistelangana.cgg.govt.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మైనార్టీలకు 75 శాతం, నాన్ మైనార్టీలకు 25 శాతం సీట్లు కేటాయించామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం లక్షా 50 వేలు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలు మించరాదన్నారు. ఇతర వివరాలకు 9391771159 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

బాలికల గురుకులంలో..

నల్లగొండ రూరల్: మైనార్టీ గురుకుల బాలిక పాఠశాల, కళాశాలల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మైనార్టీ కళాశాల ప్రిన్స్‌పాల్ షాహిన్ షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఈ నెల 18 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, నాన్ మైనార్టీ వారికి 20 సీట్లు, 6,7,8 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్లు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కళాశాల్లో ఎంపీసీ, బైపీసీ గ్రూప్‌లో 40 సీట్లు ఉన్నాయని, ఇందులో 30 సీట్లు మైనార్టీ విద్యార్థులకు, 10 సీట్లు నాన్ మైనార్టీకి మెరిట్ ఆధారంగా కేటాయిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగినవారు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాని, టీఎంఆర్ఐఎస్ మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చనని పేర్కొన్నారు. వివరాలకు 9492506594, 8639425503 నంబర్లలో సంప్రదించాలన్నారు.

గడువు పొడిగింపు

నకిరేకల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 2024–25 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 20 వరకు పొడిగించినట్లు నకిరేకల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. 2023–24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

మునుగోడు: విద్యుత్ శాఖలో 2004 సంవత్సరం తర్వాత ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికీ పాత పెన్షన్ విధానం అమలుచేయాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలంలోని గూడపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణంలో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104 జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ఆర్టిజన్లను జేఎల్ఎంలుగా గుర్తించాలని కోరారు. అదేవిధంగా జేఎల్ఎంలుగా పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా, జిల్లా అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, కార్యదర్శి వెంకటయ్య, డివిజన్ అధ్యక్షుడు పురం రాంబాబు, శ్రీనివాసరావు, అయూబ్, అద్దంకి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న వి.వెంకటేశ్వర్లు

లారీ ఢీకొని ఒకరు మృతి



చిక్కుల రమేష్ (ఫైల్)

నార్కట్‌పల్లి : బైక్‌ను లారీ ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు... ఈ సంఘటన గురువారం రాత్రి నార్కట్‌పల్లి మండల కేంద్రం శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లికి చెందిన చిక్కుల రమేష్ (34) నల్ల గొండ జిల్లా కోర్టులో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి నల్ల గొండ నుంచి నార్కట్‌పల్లికి బైక్‌పై వస్తుండగా నార్కట్‌పల్లి శివారులో నల్లగొండ రోడ్డులో ప్రమాదశాత్తు బైక్‌ను లారీ ఢీ కొనడంతో రమేష్ తలకు బలమైనగా యాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు తక్షణమే చేరుకుని రమేష్‌ను స్థానిక కామినేని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉ న్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్ల గొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సిరెడ్డి తెలిపారు.

సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

సంస్థాన్ నారాయణపురం: పీఏసీఎస్‌లో పెంచిన రైతుల సభ్యత్వ రుసుమును వెంటనే తగ్గించాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం సంస్థాన్ నారాయణపురం పీఏసీఎస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పీఏసీఎస్‌లో రైతు సభ్యత్వ రుసమును రూ.3వేల నుంచి రూ.311 తగ్గించాలన్నారు. అదే విధంగా మూతడపడిన పెట్రోల్ బంక్‌ను తిరిగి ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య, పోట్ట శంకరయ్య, సుర్వి నర్సింహ్మ, పల్లె మల్లారెడ్డి, ముత్యాలు, ఇద్దయ్య, గాలయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

అయోధ్య అక్షింతల పంపిణీ



అక్షింతలు తీసుకువస్తున్న భక్తులు

నల్లగొండ టూటౌన్: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గురువారం నల్లగొండ పట్టణంలోని ముషంపల్లి రోడ్డు మారుతి మందిరం నుంచి 6వ వార్డు శాంతినగర్‌కు మంగళహారతి, కోలాటం, శ్రీరామ కీర్తనలతో తీసుకువచ్చారు. కాలనీలో ఇంటింటికీ అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుష్పాల శ్రీనివాస్, విమల, సువర్ణ, సునీత, మాధవి, హేమలత, మంజుల, మనీషా, గీత, స్వాతి, యశోద, జ్యోతి, అలివేలు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నాంపల్లి: మండలంలోని తుంగపహాడ్, టీపీ గౌరారం, వడ్డెపల్లి, పెద్దాపురం గ్రామాల్లో 40 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ, జెడ్పీటీసీ ఏడుదొడ్ల శ్వేత, ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవ్‌సింగ్, ఆర్ఐ దయాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు దండిగ అలివేలునర్సింహ, జెల్లెల వెంకటయ్యసైదులు, కొమ్ము యాదమ్మభిక్షం, కొండల్, యాదయ్య, జగ్గారెడ్డి,పల్లె రామలింగం తదితరులు ఉన్నారు.